
శ్రీరస్తు

శ్రీ దుర్గా పంచరత్నమ్

- భావార్థముతో -

శుభమస్తు





సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ దుర్గా పంచరత్న స్తోత్రం స్వయముగా పరమపూజ్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారిచే ప్రకటించబడింది. శ్రీ కాంచీ మహా పెరియవ - మహా జ్ఞాని, మహా యోగి మాత్రమే కాక, అణిమాది అష్ట సిద్ధులను సాధించిన సాక్షాత్ కామాక్షీ స్వరూపం. జనహితమును కోరి, మనలో అంతర్లీనంగా ఉన్న అతీంద్రియ శక్తి యైన దుర్గామాతను మన అంతరంగములో నిలుపుకుని, ప్రార్థించి, రక్షణను ముక్తిని ప్రసాదించడానికి పెద్ద స్వామి ఈ జాతికి అనుగ్రహించిన స్తోత్రం దుర్గా పంచరత్నం.

శ్రీ దుర్గా పంచరత్నం - భావార్థముతో -

01\. తే ధ్యానయోగానుగతా అపశ్యన్
త్వామేవ దేవీం స్వగుణైర్ని గూఢామ్।
త్వమేవ శక్తిః పరమేశ్వరస్య
మాం పాహి సర్వేశ్వరి మోక్షదాత్రి॥

ధ్యానములోను, యోగములోను అంతర్ముఖులై ఉన్న వారు తమలో అంతర్గతంగా కొలువై ఉన్న అతీంద్రియ శక్తి స్వరూపమును దుర్గా మాతవైన నిన్నుగా గ్రహించారు. జగదీశ్వరుని వెనుక దాగి ఉన్న ఏకైక అపురూప శక్తివి నీవే. సకల జీవులకు ఆరాధ్యవై, ముక్తి ప్రదాతవైన శ్రీ దుర్గా భగవతిని మమ్ములను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

\- - - === - - -

02\. దేవాత్మశక్తిః శ్రుతివాక్యగీతా
మహర్షిలోకస్య పురః ప్రసన్నా।
గుహా పరం వ్యోమ సతః ప్రతిష్ఠా
మా పాహి సర్వేశ్వరి మోక్షదాత్రి॥

Kiron Type Institute

సకల వేదములచే స్తుతించబడుతున్న దివ్యాత్మ స్వరూపము నీవు. నిన్నే నిరంతరం ధ్యానిస్తూ, నిన్ను తమ హృదయములలో నిలుపుకున్న పరమ యోగుల పట్ల అత్యంత ప్రీతి కలిగినదానివై, సకల జీవులకు ఆరాధ్యవై, ముక్తి ప్రదాతవైన శ్రీ దుర్గా భగవతిని మమ్ములను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

\- - - === - - -

03. పరాస్య శక్తిః వివిధైవ శ్రూయసే
శ్వేతాశ్వవాక్యోదితదేవి దుర్గే।
స్వాభావికీ జ్ఞానబలక్రియా తే
మాం పాహి సర్వేశ్వరి మోక్షదాత్రి॥

ఈశ్వరుని పరా శక్తివిగా, అనేక విధములుగా కీర్తించబడుతూ, శ్వేతావతార ఉపనిషత్తులో ప్రకటించబడి, అన్ని చర్యలు, జ్ఞాన స్వరూపము వెనుక నిలిచియున్న శక్తిగా, సకల జీవులకు ఆరాధ్యవై, ముక్తి ప్రదాతవైన శ్రీ దుర్గా భగవతిని మమ్ములను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

\- - - === - - -

04. దేవాత్మశబ్దేన శివాత్మభూతా
యత్కూర్మవాయవ్యవచోవివృత్యా।
త్వం పాశవిచ్ఛేదకరీ ప్రసిద్ధా
మాం పాహి సర్వేశ్వరి మోక్షదాత్రి॥

శివునియొక్క ఆత్మస్వరూపమై, జీవుడు సమాధి స్థితిలోకి వెళ్లేముందు కేవలము అంతర్గతంగా కూర్మ, వాయవ్యములలో వినిపించే ఓంకార శబ్దంగా, భవ పాశములను తెంచే శక్తిగా, సకల జీవులకు ఆరాధ్యవై, ముక్తిప్రదాతవైన శ్రీ దుర్గా భగవతిని మమ్ములను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

- - - === - - -

05. త్వం బ్రహ్మపుచ్ఛా వివిధా మయూరీ
బ్రహ్మప్రతిష్ఠాస్యుపదిష్టగీతా।
జ్ఞానస్వరూపాత్మతయాఖిలానాం
మాం పాహి సర్వేశ్వరి మోక్షదాత్రి॥

మయూర స్వరూపములో ఈశ్వరుని అర్చిస్తూ, జీవులకు భగవద్గీతలో బోధించబడిన పరబ్రహ్మ మార్గమును చూపుతూ, జ్ఞానస్వరూపిణిగా, సృష్టి అనే క్రీడను నిర్వహిస్తూ, సకల జీవులకు ఆరాధ్యవై, ముక్తి ప్రదాతవైన శ్రీ దుర్గా భగవతిని మమ్ములను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

- - - === - - -

- - ఇతి పరమపూజ్య శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామిగల్ కృతం " దుర్గా పంచరత్నం " సంపూర్ణమ్ - -

- - - === - - -



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)